keratam.in
www.digital.keratam.in

కెరటం

శనివారం, 24 డిసెంబర్ 2022 పేజీలు 08



# దివ్యాంగులకు ట్రై సైకిళ్ల పంపిణీ

**శామ్, డిసెంబర్23(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం ఏరియా పీవీకే5గని యందు సింగరేణి ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా గని మేనేజర్ పాలడుగు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ జక్కం రమేష్ హాజరై వికలాంగులకు అవసరమైన ట్రై సైకిల్‌లు, హియరింగ్ మెషిన్‌లు వితరణ చేశారు. వీరితో పాటు కొత్తగూడెం ఏరియా టిబిజికెఎస్ వైస్ ప్రెసిడెంట్ ఎండీ. రజాక్ పాల్గొన్నారు. పీవీకే 5 ఉద్యోగులు, అధికారులు కలసి సోషల్ సెక్యూరిటీ ఫండ్ ఏర్పాటు చేసుకొని ఆ ఫండ్ నుండి అనేక సహాయ కార్యక్రమాలు చేపట్టడం జరుగుచున్నవి. ఈ కార్యక్రమంలో జీఎం మాట్లాడుతూ పీవీకే 5లో కార్మికులు అధికారులు కలసి ఈలాంటి వితరణ కార్యక్రమాలు చేయడం ఎంతో అభినదించదగ్గ విషయంగా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ జక్కం రమేష్, కొత్తగూడెం ఏరియా టిబిజికెఎస్ వైస్ ప్రెసిడెంట్ ఎండీ. రజాక్, ఏజెంట్ రవీందర్, రీజినల్ సెక్రటరీ కూసన వీరభద్రం, పిట్ సెక్రటరీ చిలక రాజయ్య, ఏఐటీయూసీ నుండి నాగేశ్వర్ రావు, సీఐటీయూ రఘు, ఐఎన్‌టీయూసి నుండి రమణయ్య, షాకీర్, అనిల్ సాగర్,వెల్ఫేర్ ఆఫీసర్ అజయ్,ఈశ్వరయ్య, పిట్ ఇంజనీర్ శ్రీనివాస్, ప్రతాప్, కనకారావు, రాంచందర్, శంకర్, సాంబయ్య,రాజేశ్వరావు, కార్మికులు, అధికారులు, సూపర్ వైజర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



### రాజ్యాంగ సంస్థలను

# నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

- **బిల్కిస్ భాను రివ్యూ పిటిషన్ కొట్టివేయడం అన్యాయం**
- **ఎన్ఎఫ్ఐడబ్ల్యూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమితి**

**శామ్, డిసెంబర్23(కెరటం ప్రతినిధి)**

2002వ సంవత్సరంలో సామూహిక అత్యాచారం చేసి కుటుంబ సభ్యులను హత్య చేసిన కేసులో దోషులుగా తేలిన 11 మందిని గుజరాత్ ప్రభుత్వం రీమిషన్ పాలసీ ద్వారా విడుదల చేయడాన్ని సవాలు చేస్తూ బెల్కిస్ భాను దాఖలు చేసిన రివ్యూ పిటిషన్ను కొట్టివేయడం అన్యాయమని రాజ్యాంగ సంస్థలను కేంద్ర ప్రభుత్వం తమ ఆ ధీనంలో ఉంచుకొని రాక్షస పాలన సాగిస్తున్నదని విమర్శించారు. బిల్ కీస్ భాను రివ్యూ పిటిషన్ ను సుప్రీంకోర్టు కొట్టేసినందుకు నిరసనగా ఎన్ఎఫ్ఐ డబ్ల్యూ జిల్లా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం రామ వరం 8 వార్డ్ లో నిరసన చేపట్టారు. అత్యం త పాషవికంగా క్రూరంగా సామూహిక అత్యాచారం చేసి కుటుంభ సభ్యులను హత్య చేసిన దోషులను గుజరాత్ ప్రభుత్వం రీమిషన్ పాలసీ ద్వారా ఏ విధంగా విడుదల చేయడానికి అనుమతిస్తుందని సాధారణంగా హత్య నేరం రేప్ చేసిన నిందితులను ఉరిశిక్ష లేదా యావజ్జీవ శిక్ష విధిస్తారు అని వారికి క్షమాబిక్ష పెట్టడానికి కూడా అనర్హులని ఇలాంటి వారిని విడుదల చేస్తే బాధితులకు ఏ విధంగా రక్షణ ఉంటుందని వారు ప్రశ్నించారు ఇలాంటి తీర్పుల వలన ప్రజలలో న్యాయవ్యవస్థపై నమ్మకం కోల్పోతారని ఈ కేసును ఉదాహరణంగా తీసుకొని మిగతా నేరస్తులకు కూడా అవకాశం ఇచ్చే విధంగా ఉందని విమర్శించారు బిజెపి ప్రభుత్వాలు మహిళలకు రక్షణ లేక పోవడమే గాక మరొకవైపు నిందితులకు మార్గాలు సుగము చేయడం నీతిమా లిన చర్యని విమర్శించారు ఈ ఇలాంటి చర్యలను మహిళలు అంతా తిప్పి కొట్టాలని అన్నారు. రాజ్యాంగ వ్యవస్థ స్వతంత్రంగా పనిచేయాలని బిల్కీస్ బానోకు మద్దతుగా ఇచ్చిన వారిని జైళ్ళలో పెట్టీ నిందితులను మాత్రం బయట తిరిగే అవ కాశం ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం సిగ్గుమాలిన చర్య లను ఖండించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్ర మంలో కరీష రత్నకుమారి, మామిడాల ధనలక్ష్మి, లింగంపల్లి సుగుణ, సత్తెనపల్లి విజయలక్ష్మి, నిర్మల, షేక్ షాహిన్, పుట్టి భాగ్యలక్ష్మి, మద్దెల విజయలక్ష్మి, భూలక్ష్మి, షమీం, జ్యోతి, లత, మెరీనా, తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్రపతి పర్యటనకు ఏర్పాట్లు

# ఘనంగా ఉండాలి

- **ఈ నెల 28వ తేదీన భారత రాష్ట్రపతి భద్రాచలం రాక**
- **పట్టణాన్ని పరిశుభ్రంగా తయారు చేయాలి**
- **26వ తేది వరకు కేటాయించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి**
- **జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
- **విధులు కేటాయించిన జిల్లా అధికారులతో టెలికాన్ఫరెన్స్**



**శామ్, డిసెంబర్23(కెరటం ప్రతినిధి)**

దేశ ప్రధమ మహిళ భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటనకు ఏర్పాట్లు ఘనంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ తెలిపారు. ఈ నెల 28వ తేదీన భారత రాష్ట్రపతి భద్రాచలం పర్యటన పురస్కరించుకొని విధులు కేటాయించిన జిల్లా అధికారులతో శుక్రవారం కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రోటోకాల్ ప్రకారం అన్ని ఏర్పాట్లు ఈ నెల 26వ తేదీ వరకు పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. హెలిపాడ్లు ఏర్పాటు ప్రక్రియ గురించి ఆర్ అండ్ బి ఈఈ భీంలాను అడిగి తెలుసుకున్నారు. పటిష్టమైన, కట్టుదిట్టమైన భద్రత ఉంటుందని చెప్పారు. మహబూబాబాద్, ఆసిఫాబాద్ జిల్లాలలో నిర్మించిన ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలు ప్రారంభోత్సవాలు వర్చువల్ విధానం ద్వారా రాష్ట్రపతి నిర్వహించనున్నందున తగిన ఏర్పాట్లు చేయాలని ఎన్ఐసి సిబ్బందిని ఆదేశించారు. చివరి నిమిషం వరకు వేచి ఉండకుండా 26వ తేది వరకు కేటాయించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి అధికారులు సంసిద్ధంగా ఉండాలని ఆయన సూచించారు. రాష్ట్రపతి పర్యటించు ప్రాంతాల్లో అగ్నిమాపక యంత్రాలను అందుబాటులో ఉంచాలని చెప్పారు. పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహణకు ప్రత్యేక సిబ్బందిని నియమించి, పట్టణాన్ని పరిశుభ్రంగా తయారు చేయాలని పంచాయతీ అధికారులకు సూచించారు. అధికారులకు కేటాయించిన విధులను సకాలంలో పూర్తి చేయుటకు ముందస్తుగా పర్యటించి ఏర్పాట్లను పర్యవేక్షణ చేయాలని చెప్పారు. దేవాలయం వద్ద క్రిటికల్ కేర్ బాక్స్ ఏర్పాటు చేసి ప్రత్యేక వైద్య నిపుణులను అందుబాటులో ఉంచాలని చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రి నందు ప్రత్యేక వార్డులు, అంబులెన్సు సిద్ధంగా ఉంచాలని వైద్యాధికారులకు సూచించారు. అంతర్జాల సేవలు అందుబాటులో ఉంచాలని బిఎస్ఎన్ఎల్ అధికారులను ఆదేశించారు. విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా జరిగే విధంగా చర్యలు చేపట్టాలని, ప్రత్యామ్నయంగా జనరేటర్ సిద్ధంగా ఉంచాలని విద్యుత్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డిఆర్డిఓ మధుసూదనరాజు, డిపిఓ రమాకాంత్, విద్యుత్ శాఖ ఎస్ఈ రమేష్, ఆర్ అండ్ ఈఈ భీమ్లా, పంచాయతీరాజ్ ఈఈ సుధాకర్, వైద్యాధికారులు శిరీష, రవిబాబు, అగ్నిమాపక అధికారి శ్రీనివాస్, కొత్తగూడెం, భద్రాచలం ఆర్డీవోలు స్వర్ణలత, రత్న కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

### సింగరేణి తల్లి మురిసేలా...

# అదిరిన సంబురాలు..

- **కొత్తగూడెం ఏరియాలో ఘనంగా 134వ సింగరేణి దినోత్సవ వేడుకలు**
- **సింగరేణి చరిత్రలో ఎన్నో మైలురాళ్ళు సాధించింది**
- **సంస్థలో పని చేస్తున్నందుకు మనమంతా గర్వించాలి**
- **కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ జక్కం రమేష్**



3

## కలెక్టర్ సార్... ఒక్క గ్రామపంచాయతీ భవనం

# మంజూరు చేయండి

- చెట్టే గ్రామపంచాయతీ భవనంగా మారిన దుస్థితి
- దంతేలబోరా ఎస్సీ కాలనీ సర్పంచ్ గద్దల రమేష్

**శామ్, డిసెంబర్23(కెరటం ప్రతినిధి)**

పాల్వంచ మండల పరిధిలోని దంతేలబోరా ఎస్సీ కాలనీ గ్రామపంచాయతీలోని శుక్రవారం పాలకవర్గం సమావేశం సర్పంచ్ గద్దల రమేష్ అధ్యక్షతన నిర్వహించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పాలకవర్గ సమావేశంలో గ్రామంలోని అనేకమైన సమస్యలను గుర్తించిన వాటికి త్వరలోనే పరిష్కారం చూపుతానని అన్నారు. గ్రామంలోని పంచాయతీ భవనం లేక గ్రామ కార్యకలాపాలను చెట్టు కిందనే నిర్వహించడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేసినారు, ఎన్నోసార్లు అధికారులును, ప్రజా ప్రతినిధులను కలిసిన గాని ప్రయోజనం లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక మీరే మాకు దిక్కు కలెక్టర్ సార్ మా దంతేలబోరా ఎస్సీ కాలనీ గ్రామపంచాయతీ భవనం మంజూరు చేయాలని అన్నారు పంచాయతీ భవనము లేక ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నా మనీ అన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు త్వరలోనే నూతన గ్రామపంచాయతీ భవనాలు మంజూరు అవుతున్నాయని ఆశ చూపి స్థానిక ఎమ్మెల్యే వర్గానికి సంబంధించిన సర్పంచులకు మాత్రమే నూతన గ్రామ పంచాయతీలకు నిధులు మంజూరు చేయటం జరిగినది అన్నారు. ఎన్నో ఆశలుగా ఎదురుచూసిన గాని నిరాశ ఎదురైందని అన్నారు ఇకనైనా స్థానిక ప్రజా ప్రతినిధులు మొండి వైఖరి వీడి మండలంలోని నూతనంగా ఏర్పాటైన గ్రామపంచాయతీలన్నీటికి పంచాయతీ భవనాలు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రాజశేఖర్, వార్డు సభ్యులు ఆదిలక్ష్మి, లక్ష్మి, కోఆప్షన్ సభ్యులు లక్ష్మీదేవి, చిన్న ముత్యం తదితరులు పాల్గొన్నారు.








## టి.యల్.యం మేళాలను వాయిదా వేయాలి

### టియస్ యుటియఫ్ భద్రాద్రి జిల్లా కమిటీ డిమాండ్

**శామ్, డిసెంబర్23(కెరటం ప్రతినిధి)**

ఈనెలలో నిర్వహించనున్న టి.యల్.యం మేళాలను వరుస సెలవుల నేపథ్యంలో వాయిదా వేసి, జనవరి నెలలో సంక్రాంతి సెలవుల తర్వాత జరపాలని టీఎస్ యుటిఎఫ్ భద్రాద్రి జిల్లా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు బి.కిశోర్ సింగ్, కృష్ణ ఒక ప్రకటనలో అధికారులను కోరారు. డిసెంబర్ నెలలో వరుసగా మూడు రోజులు క్రిస్మస్ సెలవులు. పని దినాలు తక్కువగా ఉన్నాయి. ఉపాధ్యాయులు కనీసం నాలుగు టి.యల్.యంలను తయారు చేసి ప్రదర్శించాలన్నా, ముఖ్యంగా ప్రాథమిక పాఠశాలల్లోని ఏకోపాధ్యాయులకు కష్టతరమైన పని. కొంత వ్యవధి ఇచ్చి, సంక్రాంతి సెలవుల తర్వాత ఈ మేళాలు నిర్వహిస్తే ఉపయోగకరంగా ఉంటుందని కావున మేళాలను వాయిదా వేయాలని డిమాండ్ చేశారు.

## నేడు ఏఐపిఎస్వో జిల్లా నిర్మాణ సమావేశం

**శామ్, డిసెంబర్23(కెరటం ప్రతినిధి)**

అఖిల భారత శాంతి, స్నేహ సంఘీభావం సంఘం (ఏఐపిఎస్వో) జిల్లా నిర్మాణ సమావేశం శనివారం సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్లో నిర్వహిస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా, సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య తెలిపారు. యుద్ధం వద్ద, ప్రపంచ శాంతి కావాలి, ప్రజల హక్కులు పరిరక్షించబడాలి, అణ్వాయుదాలు వద్దు, దేశ ప్రగతి కావాలని కోరుతూ సుధీర్గకాలంగా ఏఐపిఎస్వో జాతీయ స్థాయిలో తన కార్యకలాపాలను కొనసాగిస్తోందని తెలిపారు. ఈ సంఘాన్ని జిల్లాలో నిర్మించే విధంగా సిపిఐ, సిపిఎం, ఇతర విపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిర్మాణ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర సమన్వయ ప్రధాన కార్యదర్శి కెవియల్ హాజరవుతున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలు, మేధావులు, రాజకీయ పార్టీల నాయకులు, ఉద్యోగులు, విద్యార్థి, యువజనులు, మహిళలు, కార్మిక, కర్షకులు, అభ్యుదయవాదులు, డాక్టర్లు, లాయర్లు అధిక సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు.

## 24 మంది వామపక్ష నేతలపై ఉన్న కేసు కొట్టివేత

**శామ్, డిసెంబర్23(కెరటం ప్రతినిధి)**

మున్సిపల్ కార్మికులకు క్రమబద్ధీకరించాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, చట్టబద్ధ హక్కులు కల్పించలని డిమాండ్ చేస్తూ 2016 వామపక్ష పార్టీలు నెలరోజులపాటు చేపట్టిన నిరసనలు, ఆందోలనల సందర్భంగా పోలీసులు 24 మందిపై కేసులు నమోదు చేశారు. ఆరేండ్ల సుధీర్ఘకాలం అనంతరం నేతలపై పెట్టిన కేసును జిల్లా అదనపు ప్రథమశ్రేణి న్యాయమూర్తి శుక్రవారం ఇట్టి కేసును కొట్టివేశారు. నాయకుల తరుపున అడ్వకేట్ ఎల్.దుర్గారావు తన వాదనలు విపించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎ.కె.సాబీర్ పాషా, జిల్లా నాయకులు వై.శ్రీనివాసరెడ్డి, కంచర్ల జమలయ్య, గెద్దాడు నగేష్, సిపిఎం జిల్లా నాయకులు అన్నవరపు సత్యనారాయణ, వీరన్న, నగేష్, సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా జిల్లా నాయకులు పార్టీ నాయకులు పి.సతీష్, ఎన్.సంజీవ్ తదితర 24మందిపై పెట్టిన కేసును కొట్టివేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కార్మికుల పక్షాన పోరాడుతున్న ప్రజానాయకులపై కేసులు నమోదు చేయడం పాలకులకు అలవాటుగా మారిందని, ప్రజలు, కార్మికవర్గంకోసం ఎలాంటి నిర్భందాలనైనా ఎదుర్కొంటామని వారు స్పష్టం చేశారు.



## నూతన చర్చిని సందర్శించిన మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి

**శామ్, డిసెంబర్23(కెరటం ప్రతినిధి)**

రుద్రంపూర్ తిలక్ నగర్ నందు పాస్టర్ కనకరాజు నూతనంగా చర్చి మందిరానికి కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి శుక్రవారం రావడం జరిగింది. అనంతరం కేక్ కట్ చేసి పాస్టర్స్‌కి, సంఘ పెద్దలకు, రుద్రంపూర్ గ్రామస్తులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో రుద్రంపూర్ సర్పంచ్ గుమ్మడి సాగర్, టీబిజీకేఎస్ 11 మెన్ కమిటీ సభ్యులు కాపు కృష్ణ, మదర్ తెరిసా సేవ అధ్యక్షుడు యాకయ్య, టిఆర్ఎస్ జిల్లా నాయకులు రాజేంద్రప్రసాద్, సూరిబాబు, గుంటి రాజశేఖర్ కేస్లీ పల్లి కృపాల్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి తల్లి మురిసేలా...

# అదిరిన సంబురాలు..

- కొత్తగూడెం ఏరియాలో ఘనంగా 134వ సింగరేణి దినోత్సవ వేడుకలు
- సింగరేణి చరిత్రలో ఎన్నో మైలురాళ్ళు సాధించింది
- సింగరేణి సంస్థలో పని చేస్తున్నందుకు మనమంతా గర్వించాలి
- కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ జక్కం రమేశ్






**శామ్, డిసెంబర్23(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం ఏరియా నందు సింగరేణి దినోత్సవ వేడుకలు ఉదయం 9.30 గంటలకు కొత్తగూడెం ఏరియా జి.ఎం కార్యాలయంలో నందు నిర్వహించిన సింగరేణి దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిధిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ జక్కం రమేశ్ సింగరేణి తల్లి చిత్ర పటానికి పూల మాలను వేసి, కొబ్బరి కాయను కొట్టి పతాక ఆవిష్కరణ చేసి ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడారు. వీరితో పాటు కొత్తగూడెం ఏరియా టిబిజికేఎస్ వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్ పాల్గొన్నారు. అనంతరం జనరల్ మేనేజర్ జక్కం రమేశ్, టిబిజికేఎస్ వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, సి.ఎం.ఓ.ఏ. కొత్తగూడెం ఏరియా ప్రెసిడెంట్ పాలడుగు శ్రీనివాస్, జి.కె. ఒ.సి. పి.ఓ. రమేశ్, టిబిజికేఎస్ యూనియన్ నాయకులు, అధికారులు, సిబ్బంది, సేవ సెక్రెటరీలు, రుద్రంపూర్ మార్కెట్ యార్డ్ నుండి ప్రగతివనం రుద్రంపూర్ వరకు సింగరేణి రన్ చేసి, సింగరేణి తల్లి చిత్ర పటానికి పూల మాలలు వేసి, కొబ్బరి కాయలను కొట్టి పతాకాన్ని ఎగుర వేసి, బెలూన్లను ఎగురవేశారు. ఈ కార్యక్రమానికి సేవా అధ్యక్షురాలు జక్కం వాణి రమేశ్, ఫాతిమా రజాక్, మాధవి నారాయణ రావు పాల్గొన్నారు. అనంతరం ప్రగతివనం రుద్రంపూర్‌లో ఏర్పాటు చేయబడిన వివిధ రకములైన 9 స్టాల్స్‌ను ప్రారంభించారు.




ఈ సందర్భంగా జిఎం జక్కం రమేశ్ మాట్లాడుతూ సింగరేణి దినోత్సవ వేడుకలను జరుపుకోవడం ఎంతో ఆనందదాయకంగా ఉన్నదని, సింగరేణి సంస్థ నూతన టెక్నాలజీతో ముందుకు కొనసాగుతూ, నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించడం జరుగుతుందన్నారు. ఇందుకు సహకరిస్తున్న అధికారులను, కార్మికులను, యూనియన్ నాయకులను, కాంట్రాక్ట్ కార్మికులను అభినందించారు. 133 ఏళ్ల సింగరేణి చరిత్రలో ఎన్నో మైలురాళ్ళు సాధించడం జరిగింది. అదే విధంగా ఎన్నో సవాళ్ళను ఎదుర్కొని మన రాష్ట్రములో అతిపెద్ద ప్రభుత్వరంగ సం స్థగా, అంతే కాకుండా ఇతర ప్రభుత్వరంగ సంస్థలకు మార్గదర్శకంగా ఉండడం చాలా సంతోషకరం అని అన్నారు. ఈ సంస్థలో పని చేస్తున్న మనమందరము ఎంతో గర్వించదగ్గ విషయమన్నారు. కనుక సింగరేణి ఆవి ర్భావ దినోత్సవం ఏంతో వైభవంగా జరుపుకోవడం మన కర్తవ్యంగా గుర్తిం చాలన్నారు.అదే విధంగా తేదీ:20.12. 2022న గతంలో ఎన్నడూ సాధించని విధంగా అత్యధి కంగా 54,902 టన్నుల బొగ్గును రవాణా చేసి రికార్డు నెలకొల్పడంలో భాగస్థులైన ఉద్యోగులను, సూపర్వైసర్లను, యూనియన్లను మరియు అదికారులను అభినంధించినారు. ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ కొత్త గూడెం ఏరియాకు నిర్దేశించిన 140 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించాలని ఉద్బోధించినారు. ఈ ఆర్ధిక సంవత్సరములో నేటి వరకు 82.81 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించామని తెలియజేసినారు. అలాగే తదుపరి లక్షమైన 57.19 లక్షల టన్నుల ఉత్పత్తిని 31.03.2022 నాటికి సాధించే దిశగా అందరూ కృషి చేయాలని తెలియ చేసారు. ఈ కార్యక్రమములో కొత్తగూడెం ఏరియా జి.ఎం. జక్కం రమేశ్, కొత్తగూడెం ఏరియా టిబిజికేఎస్ వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, సి.ఎం.ఓ.ఏ. కొత్తగూడెం ఏరియా ప్రెసి డెంట్ పాలడుగు శ్రీనివాస్, జి.కె. ఒ.సి. పి.ఓ. రమేశ్, ఎస్.ఓ.టు జి. ఎం. ఆర్.నారాయణ రావు, ఏ.జి.ఎం. (సివిల్) సూర్యనారా యణ, ఏజెంట్ రవీందర్, డి.జి. ఎం.లు పర్సనల్ పి. స్యాముయెల్ సుధాకర్, ఆంజ నేయ శెట్టి, డి.జి.ఎం. అండ్ ఇంచార్జ్ (ఈ అండ్ ఎం) వెంకటే శ్వర్లు, యోహన్, ఎం.వి.టి.సి. మేనేజర్ శర్మ, పి.ఎం.కిరన్ బాబు, సీనియర్ పి.ఓ.లు మజ్జి మురలి, జి.సుధాకర్, ఎం.శ్రవణ్ కుమార్, సీనియర్ సెక్యూరిటి ఆఫీసర్ రమణ రెడ్డి, రుద్రంపూర్ డిస్పెంసరి మెడికల్ ఆఫీ సర్ డాక్టర్ పరశురాములు, అన్నీ మైన్స్ డెపార్ట్మెంట్స్ హె డ్స్, అధికారులు, సుపెర్వైసర్స్, ఉద్యోగులు, గౌతంపుర్ సేవా సెక్రటరీలు, జిఎం.కార్యాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## గడల గారూ ప్రజారోగ్యం పై

# దృష్టి సారించండి

**బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**



**శామ్, డిసెంబర్23(కెరటం ప్రతినిధి)**

కరోనా ప్రపంచాన్ని అతలాకుతలం చేస్తున్న సమయంలో ప్రజల్లో ఏర్పడిన భయాందోళనలు, వైరస్ పట్ల అధికారులను అప్రమత్తం చేయాల్సిన రాష్ట్ర హెల్త్ డైరక్టర్ గడల శ్రీనివాస్ తరచూ వివాదాల్లో మునిగి తేలుతున్నారని, వెంటనే ప్రజారోగ్యం పై దృష్టి సారించాలని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ హితవు పలికారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. గడలకు రాజకీయాల పట్ల ఆసక్తి ఉంటే తన ఉద్యోగానికి రాజీనామా చేసి తనకు నచ్చిన పార్టీలో చేరి ప్రజా జీవితంలో అడుగు పెట్టవచ్చని, కానీ ఒక ఉన్నత ఉద్యోగం చేస్తూ ఈ విధంగా కులాలు, మతాలపై అవగాహన లేకుండా వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం వల్ల ప్రజల్లో తప్పుడు సంకేతాలు వెళ్లే ప్రమాదం ఉందని విమర్శించారు. ఇప్పటికే ఆయన అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్నారని, పైగా ఇటీవల సీఎం కేసీఆర్ కాళ్ళు పట్టుకుని ప్రజల్లో చులకనగా మారారని ఇటువంటి పరిస్థితుల్లో మరో వివాదంలో చిక్కుకుని తన పదవిని పలుచన చేస్తున్నారని మండిపడ్డారు..అధికార పార్టీ అడుగులకు మడుగులు వత్తుతూ ఫక్తు రాజకీయ నేతగా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు....వెంటనే తన శాఖపై దృష్టి సారించి సీజనల్ వ్యాధులు,కరోనా కొత్త వెరియంట్ పట్ల రాష్ట్ర ప్రజల్లో ఏర్పడిన ఆందోళన పై అవగాహన కల్పించేందుకు కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సాయి,నాగుల రవికుమార్,పట్టణ అధ్యక్షుడు బాపనపల్లి కళ్యాణ్,చేనిగారపు నిరంజన్ కుమార్,వంశీ తదితరులు పాల్గొన్నారు.



## మిషన్ భగీరథ అధికారులతో రేగా ప్రత్యేక సమావేశం

**శామ్, డిసెంబర్23(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని విప్ కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు మిషన్ భగీరథ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పినపాక నియోజకవర్గంలో గ్రామాలలో నీటి సమస్యలు లేకుండా చూడాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా మిషన్ భగీరథ పథకాన్ని ప్రారంభించింది అని అన్నారు. ఈ పథకం ద్వారా ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించాలన్నారు, మిషన్ భగీరథ అధికారులకు పలు సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీఈ సదాశివకుమార్, ఎస్ఈ తిరుమలేష్, ఈఈ పద్మావతి, ఏఈలు రవితేజ, అరుంధతి మిషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహోజ్ఞంలా..

# ప్రకృతి హరిత దీక్ష

## నిర్విఘ్నంగా 87వ రోజుకు చేరిక

- మహోన్నత కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఎంవీఐ సంగం వెంకట పుల్లయ్య
- భవిష్యత్తు తరాలకు చుక్కానిగా నిలుస్తున్న వెంకట పుల్లయ్య
- అటు ఉద్యోగ ధర్మాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తూనే.. ఇటు సమాజ స్ఫూర్తి
- ఆక్సిజన్ కొనుక్కునే దుస్థితి రాకూడదు
- భవిష్యత్తు తరాలకు ఆస్తులకు కాదు ఆరోగ్యాన్ని అందించాలి
- సత్తుపల్లి ఎంవీఐ సంగం వెంకట పుల్లయ్య



శామ్, డిసెంబర్23(కెరటం ప్రతినిధి)

**అటు ఉద్యోగ ధర్మాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తూనే.. ఇటు సమాజ స్ఫూర్తితో మహో జ్ఞంలా ప్రకృతి హరిత దీక్ష చేపట్టారు ఆయన. ఆక్సిజన్ కొనుక్కునే దుస్థితి రాకూడదని.. భవిష్యత్తు తరాలకు ఆస్తులకు కాదు ఆరోగ్యాన్ని అందించాలన్న మహోన్నత కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన గొప్ప మానవతావాది ఆయన. అనునిత్యం బిజీబిజీ పనులున్నా... ప్రతి రోజూ క్రమం తప్పకుండా మొక్కలు నాటుతూ.. వాటి సంరక్షణ సైతం ఎంతో బాధ్యతాయుతంగా నిర్వరిస్తూ.. భవిష్యత్ తరాలకు ఆయన ఓ చుక్కానిగా నిలుస్తున్నారు. ఇంతకీ ఆయన ఎవరో కాదు సత్తుపల్లి మోటార్ వాహనాల తనిఖీ అధికారి సంగం వెంకట పుల్లయ్య.**

ఖమ్మం జిల్లాలోని సత్తుపల్లి ఆర్టీసీ బస్ డిపో ప్రాంగణంలో ప్రకృతి హరిత దీక్షలో భాగంగా అసిస్టెంట్ డిపో మేనేజర్ విజయ శ్రీ, మెకానికల్ సూపరింటెండెంట్ వెంకట నారాయణ సమక్షంలో సత్తుపల్లి మోటార్ వాహనాల తనిఖీ అధికారి సంగం వెంకట పుల్లయ్య ఉసిరి, నేరేడు మొక్కలను శుక్రవారం నాటారు. ఈ సందర్భంగా వెంకట పుల్లయ్య మాట్లాడుతూ... పర్యావరణాన్ని మనం కాపాడితే.. పర్యావరణం మానవాళికి, సమస్త జీవ రాశులను కాపాడుతుందన్నారు. మొక్కలు, చెట్లు ప్రయోజనాల గురించి వెంకట పుల్లయ్య వివరిస్తూ.. మొక్కలు, చెట్లు సమస్త మానవాళికి మాత్రమే కాకుండా.. మిగిలిన అన్ని జీవరాశులకు కూడా.. జీవించటానికి ఆక్సిజన్, గాలి రూపంలోను, ఆకులు, గింజలు, కాయలు, పండ్లు ఆహారం, ఔషధాలు గాను, వర్షాలు పడి నీరు అందించడానికి, సకల జీవరాశులు నివసించడానికి ఆవాసాలు గాను, అనుకూలమైన వాతావరణంను ఏర్పాటు చేయడానికి ఉపయోగపడతాయన్నారు. వాతావరణ కాలుష్యాన్ని తగ్గించి స్వచ్ఛమైన గాలిని.. ఇవ్వడానికి.. నిరంతరం ఉపయోగ పడుతున్నాయని, ప్రతి ఒక్కరూ బాధ్యతతో.. తమ ప్రతి పుట్టిన రోజు, పెండ్లి రోజు, వాహనాలు రిజిస్ట్రేషన్ చేయించుకున్న రోజున .. ఒక మొక్క చొప్పున నాటి.. జాగ్రత్తగా పెంచి పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేయాలని కోరారు. భవిష్యత్తు తరాలకు ఆస్తులను కాకుండా మంచి ఆరోగ్యాన్ని అందించాలని, పెరుగుతున్న ఆధునికతతో పాటు పర్యావరణ సమతుల్యం కూడా ఎంతో ముఖ్యమన్నారు. కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో ఆక్సిజన్‌ను కొనుక్కునే పరిస్థితి దాపురించిందని, ఈ పరిస్థితి భవిష్యత్తు తరాల మనుగడకు ప్రమాదకరమని, ఆక్సిజన్ కొనుక్కునే దుస్థితి రాకూడదు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిపో ఏడీసీ లు సుబ్బారావు, గడ్డం శ్రీను, రామ కృష్ణ సిబ్బంది, అలెక్స్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.







## కొత్తగూడెం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో సెమీ క్రిస్మస్ వేడుకలు

శామ్, డిసెంబర్23(కెరటం ప్రతినిధి)

కొత్తగూడెం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఔట్సోర్సింగ్ కాంటాక్ట్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రజనీకాంత్ బండారి ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ కుమార్ స్వామి, ఆర్తో హెచ్ఓడి నరసింహారావు, స్థానిక కౌన్సిలర్ రుక్మాంగదర్ బండారి పాల్గొని కేకును కట్ చేసి సెమీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. తదనంతరం వక్తలు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు క్షమాగుణంతో సర్వ ప్రాణులను ప్రేమిస్తే యావత్ ప్రపంచం సుఖశాంతులతో ఉంటుందని తెలిపారు. ఏసుక్రీస్తు ఎప్పుడు ప్రేమ, కరునలను, క్షమను కలిగి ఉండాలని బోధించారాని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం అన్ని మతాలను ఆదరిస్తూ పండుగ ను ప్రతి పేదవాడు పండుగ రోజు సంతోషంగా జరుపుకోవాలని ఉద్దేశంతో సీఎం కేసీఆర్ దుస్తులు పంపిణీ చేసినారు అని కూడా తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అండ్ మెడికల్ ఔట్సోర్సింగ్ కాంటాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ ఉపాధ్యక్షులు బండారి, స్టాఫ్ నర్సింగ్ సూపర్డెంట్‌లు భారతి, భూవమ్మ, జిల్లా అధ్యక్షులు రాజు, ఉదయ, శీను, మహేందర్, గంగా, హైమావతి విజయలక్ష్మి, నర్సులు సిబ్బంది మరియు ఔట్సోర్సింగ్ కార్మికులు పాల్గొన్నారు.







## ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

### జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రం సమర్పించిన ఎంఎస్‌పి పార్టీ

శామ్, డిసెంబర్23(కెరటం ప్రతినిధి)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు మహాజన సోషలిస్టు పార్టీ ఆధ్వర్యంలో నిరసన ధర్నా నిర్వహించి జిల్లా కలెక్టర్‌కి ప్రస్తుత పార్లమెంట్ సమావేశంలోనే ఎస్సీల వర్గీకరణ అంశాన్ని ప్రవేశపెట్టేందుకు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలకు కలెక్టర్ ద్వారా సమస్య పరిష్కారానికి చొరవ చూపాలని వినతిపత్రం అందించడం జరిగింది. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మహాజన సోషలిస్టు పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోఆర్డినేటర్ దేపంగి రమణయ్య మాదిగ మాట్లాడుతూ గత 28 సంవత్సరాలుగా ఎస్సీ లో ఉన్నటువంటి 59 కులాలకు జనాభా అనుగుణంగా విద్య,ఉద్యోగ ,రాజకీయ, సంక్షేమ పథకాలు ఎస్సీల వర్గీకరణ జరగకపోవడం వల్ల అన్యాయం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి సంవత్సరాలు గడుస్తున్న వర్గీకరణ పట్ల చిత్తశుద్ధి చూపడం లేదా అని అన్నారు. దేశంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలు ఎస్సీల వర్గీకరణ పట్ల సాలుకూలంగా లేఖలు రాసిన విషయాన్ని గుర్తు చేశారు. బిజెపి ప్రభుత్వం తక్షణమే ఎస్సీల ఏబిసిడి వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి తమ నిజాయితీని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్టు పార్టీ నాయకులు అలవాల రాజా పెరియర్, బోయిల్ల వెంకటేశ్వర్లు మాదిగ, ఇసంపల్లి కృష్ణ మాదిగ, కొమ్ము హుస్సేన్ మాదిగ, దాసరి సారధి మాదిగ, వీహెచ్పీఎస్ నాయకురాలు జయమ్మ, శ్రీనివాస్, బొడ్డు సత్యనారాయణ, నడిపింటి నరసింహారావు, వెంకటేశ్వర్లు, హేమలత, మేకలత, దాసరి చక్రవర్తి, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# క్రీస్తు చూపిన మార్గం సర్వమానవాళికి ఆచరణీయం

- జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలతా లెలీన
- పండుగలు ఐక్యత చిహ్నాలు
- జిల్లా పౌరసంబంధాల అధికారి శ్రీనివాస్
- టివిపిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు




**శామ్, డిసెంబర్23(కెరటం ప్రతినిధి)**

క్రీస్తు చూపిన మార్గం సర్వమానవాళికి ఆచరణీయమని జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలతా లెలీన అన్నారు. తెలంగాణ విభిన్న ప్రతిభావంతుల సంఘం (టివిపిఎస్) ఆధ్వర్యంలో శుక్రవారం బస్టాండ్ సమీపాన గల సంఘ కార్యాలయంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన జిల్లా సంక్షేమ అధికారిని స్వర్ణలత లెనినా, జిల్లా పౌరసంబంధాల అధికారి శీలం శ్రీనివాస్, టియుడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు కల్లోజి శ్రీనివాస్‌లు కేక్ కట్ చేసి సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారిని స్వర్ణలతా లెనినా మాట్లాడుతూ ఏసుక్రీస్తు బోధించిన శాంతి, సహనం, ప్రేమ ప్రతి ఒక్కరు ఆచరించాల్సిన మార్గాలని ఆమె అన్నారు. డిపిఆర్ఓ శీలం శ్రీనివాస్ మాట్లాడుతూ పండుగలు భారతదేశ ఐక్యతకు చిహ్నాలని ప్రతి పండగ భారతదేశంలోని అన్ని మతాలు అన్ని కులాలు కలిసి చేసుకుంటూ దేశా ఐక్యతను చాటి చెబుతున్నాయని అన్నారు. టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు కల్లోజి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ టీవిపిఎస్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహిస్తూ పండగల యొక్క ప్రాముఖ్యత ను తెలియజేయడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో గుణ సురేష్, ప్రముఖ అడ్వకేట్ అరకల రవి, ఆర్టిఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్, ఆనంద్, టీవీపీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మరియు విజేఏసీ చైర్మన్ సతీష్ గుండపునేని, ప్రధాన కార్యదర్శి మేడి ప్రవీణ్,దివ్యాంగ ఉద్యోగ సంఘాల జిల్లా అధ్యక్షులు జగ్గూదాస్, జి. రాము, సభ్యులు కాటి నాగేశ్వరరావు, చాంద్ పాషా, కళా బాబు రెడ్డి, గట్ల రమేష్ శ్రీను లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# క్రీస్తు దయ నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలి

- టిపిసిసి జనరల్ సెక్రటరీ ఏడవల్లి కృష్ణ
- ఏడవల్లి ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు



**శామ్, డిసెంబర్23(కెరటం ప్రతినిధి)**

క్రీస్తు దయ నియోజకవర్గ ప్రజల అందరిపై ఉండాలని టిపిసిసి జనరల్ సెక్రటరీ ఏడవల్లి కృష్ణ అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గం బస్టాండ్ సెంటర్ రైటర్ బస్తి జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో టీపిసిసి జనరల్ సెక్రటరీ ఏడవల్లి కృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమములో ముందుగా ఫష్టర్స్ ప్రేయర్ నిర్వహించారు. అనంతరం ఏడవల్లి కృష్ణ కేక్ కట్ చేసి పలువురికి తినిపించారు. ఈ సందర్భంగా ఎడవల్లి మాట్లాడుతూ క్రిస్మస్ ఏసుక్రీస్తు జననానికి గుర్తుగా ప్రపంచవ్యాప్తంగా వందల కోట్ల మంది జరుపుకునే మతపరమైన సాంస్కృతిక పండగ అన్నారు. క్రీస్తు మార్గం అందరూ అనుసరించాలని, దేవుడు మానవ రూపంలో మానవ పాపాలను తొలగించడానికి భూమిపైకి వచ్చుడాన్న కారణంగా క్రిస్మస్ జరుపుకోవాలని తెలిపారు. వివిధ దేశాల్లో క్రిస్మస్ పండగ సందర్భంగా నిర్వహించే వేడుకల్లో కొన్ని క్రైస్తవ పూర్వపు పద్దతులు కొన్ని లౌకిక విధానాలు ఉన్నాయని, ఆధునికంగా ప్రసిద్ది చెందిన వేడుకల్లో బహుమతులు ఇవ్వడం క్రిస్మస్ కోసం ఏడ్వంట్ కెలెండర్ (డిసెంబర్ 1 నుంచి) లెక్కించడం ఏద్వంట్ రెత్ పేరిట ఓ ఆకుపచ్చని ఆకులతో రింగ్ తయారు చేసి నాలుగు లేదా ఐదు కొవ్వొత్తులు వెలిగించడం క్రిస్మస్ సంగీతం, అందులో క్రిస్మస్ కరోల్ అనే గీతాలాపన, కృష్టంగల్ అనే కొవ్వొత్తి వెలిగించడం,క్రీస్తు జననం ప్రదర్శన చూపడం సామూహిక ప్రార్థనలు ప్రత్యేక విందు క్రిస్మస్ చెట్టు క్రీస్తు జనన దృశ్యాలు వంటి వాటితో కూడిన వాటిని ఏర్పాటు చేస్తారని ఏడవల్లి కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమములో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాయల శాంతయ్య, టౌన్ అధ్యక్షులు బొమ్మిడి మల్లికార్జున్, లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు సకినల వెంకటేశ్వరరావు, చుంచుపల్లి మండల అధ్యక్షులు ఆంతోటి పాల్, పట్టణ మహిళ మైనార్టీ అధ్యక్షురాలు జేరిన, ఐఎన్‌టీయూసీ నాయకులు కాలం నాగభూషణం, టౌన్/లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు కల్లేపల్లి రాజా, కొప్పుల రమేష్, కాంగ్రెస్ నాయకులు వెలెటి వెంకటేశ్వర్లు, పక్రొద్దిన్, శనగ లక్ష్మణ్, కలిపాక సత్యనారాయణ, ఫైజుద్దిన్, నాగేశ్వరరావు, చారి, క్లైమంట్, రాములు నాయక్, బాలు నాయక్, రామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.




## అన్ని మతాల సంక్షేమమే సీఎం కేసీఆర్ ధ్యేయం

**కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు**

**శామ్, డిసెంబర్23(కెరటం ప్రతినిధి)**

అన్ని మతాల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు పరిపాలన సాగిస్తున్నారని కొత్తగూడెం నియోజకవర్గం శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం స్థానిక లారీ ఓనర్స్ అసోసియేషన్ హాల్‌లో వనమా క్రైస్తవులకు క్రిస్మస్ కానుకలు అందజేశారు. ప్రభుత్వం తరుపున 400 మందికి దుస్తులు అందజేశారు. క్రిస్మస్ కేక్ కట్ చేశారు. సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వనమా మాట్లాడుతూ తెలంగాణా ప్రభుత్వం, కెసిఆర్ హిందు వులకు బతుకమ్మ చీరలు,క్రైస్తవులకు క్రిస్మస్ కానుకలు, ముస్లిం లకు రంజాన్ తోఫాలు పంపిణీ చేసి, పండుగలు ఆహ్లాద వాతా వరణంలో జరి పేలా ఏర్పాట్లు చేస్తున్నారన్నారు. క్రీస్తు బోధనలు అనుసరణీయ మని, ఆయన శాంతి బోధనలు అనుసరించి, మానవు లందరూ సన్మార్గంలో పయనించాలని, లోకంలో శాంతి కోసం అందరూ కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా పాస్టర్లు వనమాను ఘనంగా సన్మానిం చారు. ఈ కార్యక్ర మంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస రావు, మైనారిటీ సంక్షేమ అధికారి సంజీవరావు, తాసిల్దార్ రంగా ప్రసాద్, పాస్టర్స్ జాన్ విల్సన్, ప్రేమ్ దాస్, నాగభూషణం, ఏసుదాస్, కొత్తపల్లి రవి,ఎంపీపీ మడివి సం`స్వతి, పెద్దమ్మ గుడి మాజీ చైర్మన్ మహిపతి రామలింగం, పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు మంతపురి రాజు గౌడ్, ఎస్‌వీఎన్ ఆచార్యులు, కాల్వ ప్రకాశ రావు, నరేందర్ రెడ్డి, సమ్మయ్య, నవభారత్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.






## నూతన వధూవరులను ఆశీర్వదించిన రేగా

**శామ్, డిసెంబర్23(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండల ఎంపీపీ బాదావత్ శాంతి, సీతారామ్ దంపతుల కుమారుడు చక్రపాణి, లావణ్యలు ఇటీవల నూతనంగా వివాహం చేసుకున్న సందర్భంగా వారి నివాసానికి వెళ్లి నూతన వధూవరులను అక్షింతలు వేసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ఆశీర్వదించారు.

